ఎయిడ్స్ క్విజ్ పోటీల్లో జిల్లాకు ప్రథమ స్థానం

ప్రథమ బహుమతి అందుకుంటున్న జిల్లా విద్యార్థులు

వరంగల్, అక్టోబర్ 22 : హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై రాష్ట్రస్థాయి క్విజ్ పోటీల్లో జిల్లా విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో తేజస్వీ పబ్లిక్ స్కూల్‌కు చెందిన విధాత్రి, ఖరీముల్లా అత్యుత్తమ ప్రతిభతో మొదటి స్థానం లో నిలిచాడు. విజేతలకు ప్రాజెక్ట్ డైరెక్టర్ హైమావతి చేతులమీదుగా రూ.10వేలు బహుమతిగా అందజేశారు. రెండోసారి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి రీజినల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను డీఎంహెచ్‌వో లలితా దేవీ, అడిషనల్ డీఎంహెచ్‌వో మదన్‌మోహన్‌రావు అభినందించారు. ప్రోగ్రాం అధికారి స్వప్న మాధురి, రామకృష్ణ పాల్గొన్నారు.

పాలకుర్తి ఎస్సైపై బదిలీ వేటు

గిరిజనుడి ఆత్మహత్య ఘటనలో సీపీ చర్యలు

సుబేదారి, అక్టోబర్ 22 : జనగామ జిల్లా పాలకుర్తి పోలీసు స్టేషన్‌లో గిరిజన యువకుడు లకావత్ శ్రీనివాస్ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలో ఎస్సై ఎం సాయి ప్రసన్న కుమార్‌పై బదిలీ వేటు పడింది. ఈ మేరకు మంగళవారం వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఉత్తర్వులు జారీచేశారు. పాలకుర్తి నూతన ఎస్సైగా డీ పవన్‌కుమార్‌ను సీపీ నియమించారు. భార్యాభర్తల మధ్య గొడవను కౌన్సెలింగ్‌తో చక్కదిద్దాల్సిన పోలీసులు స్థానిక అధికార పార్టీ నేత ఒత్తిడితో స్టేషన్‌లో బంధించి విచక్షణారహితంగా కొట్టడంతో దెబ్బలు తాళలేక ఆ యువకుడు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు బాధ్యులైన పాలకుర్తి పోలీసు అదికారులపై చర్యలు తీసుకోకుండా ఎస్సైని మాత్రమే బదిలీ చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

కాంట్రాక్టు ఉద్యోగి కుటుంబానికి ఆర్థికసాయం

బాధిత కుటుంబానికి చెక్కును అందిస్తున్న డీఎంహెచ్‌వో లలితాదేవి

వరంగల్, అక్టోబర్ 22 : ఎల్కతుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్ సురేష్‌కుమార్ కుటుంబానికి తోటి ఉద్యోగులు, మిత్రులు ఆర్థికసాయం అందచేశారు. సురేష్‌కుమార్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా రూ.లక్ష చెక్కును మంగళవారం డీఎంహెచ్‌వో లలితాదేవీ, అడిషనల్ డీఎంహెచ్‌వో మదన్‌మోహన్‌రావు చేతులమీదుగా అందించారు.

30లోగా లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి

కాజీపేట, అక్టోబర్ 22: రైల్వే పెన్షన్‌దారులు ఈ నెల 30లోగా 2024 సంవత్సరానికి సంబంధించిన డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు జీవన్ ప్రమాణ పత్రాలను సమర్పించాలని ఆలిండియా రిటైర్డ్ రైల్వే ఫెడరేషన్ నాయకుడు సాదినేని సూర్యనారాయణ, మారపాక కట్టస్వాములు సూచించా రు. వారు మాట్లాడుతూ కాజీపేట పట్టణంలోని రైల్వే పెన్షనర్లు అసోసియేషన్ కార్యాలయంలో ఈ నెల 30 వరకు రోజూ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లను చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎవరైనా రాలేని పరిస్థితుల్లో ఉంటే వారి ఇంటి అడ్రస్, సెల్ నంబర్ చెబితే ఇంటికి వచ్చి డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్‌ను చేయనున్నట్లు తెలిపారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు నా క్రయింటు శ్రీమతి కాగితపు గీతాదేవి, తండ్రి : కీ॥శే॥ గట్టెపల్లి సదానందం (భర్త : కాగితపు రమేష్ బాబు), ఇ.నెం. 2-11-8, శంకరనగర్, విద్యానగరపురి, హనుమకొండ జిల్లా గారు తెలియజేయునది ఏమనగా ! నా క్రయింటి ఆస్తి పంపకం కోసం కోర్టులో పార్టిషన్ దావా Vide No. O.S.No.228/2019 ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జి హనుమకొండ దిగువ హామీ షెడ్యూల్ ఆస్తిపై పంపకం కొరకు తండ్రి : గట్టెపల్లి సదానందం మరియు సోదరులు గట్టెపల్లి కమలాకర్, గట్టెపల్లి వినయ్‌కుమార్ మరియు గట్టెపల్లి వెంకటలక్ష్మి, గట్టెపల్లి భాగ్యలక్ష్మి పై దావా వేసినారు. మరియు దావా పెండింగ్‌లో తండ్రి : గట్టెపల్లి సదానందం చనిపోగా ఆయన వారసులుగా ఆయన భార్య జమునను వారసురాలుగా దావాలో తెప్పించుటకు పిటీషన్ పెండింగ్‌లో ఉంది మరియు నా క్రయింట్ సోదరులు తమ తల్లితో కుమ్మక్కై వారసత్వ ఆస్తిని తల్లి పేరు మీద రెవెన్యూ రికార్డులో హార్డిడ్ చేసి నాలా ప్రొగీడింగ్ పొందినారు అని తెలుపుతూ దావా ఆస్తిని శ్రీ మట్టెడ అంజయ్య, తండ్రి : కీ॥శే॥ మట్టెడ బలస్వామి, ముచ్చర్ల నివాసితో రిజిస్టర్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ దాక్యుమెంట్ సృష్టించినారు. మరియు కింద చూపబడిన ఆస్తికి అతనితో కుమ్మక్కై అన్యక్రాంతము చేయుటకు ప్రయత్నిస్తున్నారు. నా క్రయింట్ యొక్క తల్లి గట్టెపల్లి జమునకు గాని మరియు పైన తెలిపిన సోదరులకు గాని ఆస్తిపై ఎటువంటి సంపూర్ణ హక్కులు లేవు మరియు నా క్రయింట్‌కి నాలుగవ వంతు వారసత్వం వాటా కలిగియున్నది మరియు దావా పెండింగ్‌లో ఉండగా మోసపూరితంగా కుమ్మక్కై దాక్యుమెంట్ సృష్టించి శ్రీ మట్టెడ అంజయ్య ద్వారా అన్యక్రాంత ప్రయత్నం చేయుచున్నారు. కావున ఎవరైనా పై తెలిపిన వ్యక్తులతో క్రయవిక్రయాలు జరుపరాదు. ఒకవేళ జరిగిన అవి చెల్లుబాటు కావు మరియు నా క్రయింట్ చెప్పిన దావాలో తీసుకునే చట్టపరమైన చర్యలకు బాధ్యులు అవుతారు. **షెడ్యూల్ ఆస్తి వివరములు :** సర్వే నెం.293/సిలో భూమి 3.11 గుంటలు, మరియు సర్వే నెం.292/సిలో 0.16 గుంటలు మొత్తం 3.27 (మూడు ఎకరాల ఇరవై ఏడు గుంటలు) స్థీరాస్తి గ్రామము, హసన్‌పర్తి మండలము, హనుమకొండ జిల్లా. ॥క్రయింట్ ఆదేశానుసారం॥
తేది : 19-10-2024

సం/- జి. మురళీకృష్ణారావు
అడ్వకేట్
ఇ.నెం. 2-5-256, హనుమకొండ. సెల్ : 9989041339

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, GOPALAPU VENKATESHWAR RAO (New Name), previously called GOPALAPU VENKATESHWARLU (Old Name), and R/o H.No. 1-84, Gunturpally, Sangem Mandal, Warangal Dist., TG., India, and solemnly declare.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

ఆదివాసీ పోరుబిడ్డ కుమ్రంభీం

బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్


బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో కుమ్రంభీం, మాజీ మంత్రి నర్సింహారెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు వినయ్‌భాస్కర్

హనుమకొండ, అక్టోబర్ 22: ఆదివాసీ పోరుబిడ్డ కుమ్రంభీం అని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా కుమ్రంభీం జయంతి, మాజీ మంత్రి నాయిని నర్సింహారెడ్డి వర్ధంతి నిర్వహించారు. ముందుగా వినయ్ భాస్కర్ పార్టీ శ్రేణులతో కలిసి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల్ –జంగల్–జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన యోధుడు కుమ్రంభీం అని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కుమ్రంభీంకు సముచిత గౌరవం ఇచ్చినట్లు తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో కుమ్రంభీం పేరిట జిల్లా ఏర్పాటుతో పాటు కుమ్రంభీం జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించినట్లు ఆయన వివరించారు.

కార్మిక పక్షపాతి నాయిని నర్సింహారెడ్డి

కార్మికుల పక్షపాతి మాజీ మంత్రి నాయిని నర్సింహారెడ్డి అని దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన కీలక భూమిక పోషించారన్నారు. టీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యుడిగా పార్టీకి ఎంతో సేవ చేశారని తెలిపారు. కార్మికశాఖ మంత్రి, హోంశాఖ మంత్రిగా తెలంగాణకు ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. కార్మికుల కోసం అనేక చట్టాల అమలులో కీలకంగా వ్యవహరించారని తెలిపారు. కుడా మాజీ చైర్మన్లు సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్, మర్రి యా దవరెడ్డి, పార్టీ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, నాయకులు న యాముద్దీన్, జానకి రాములు, రఘు, రామ్మూర్తి, శ్రీధర్‌రావు, ప్రశాంత్, వెంకన్న పాల్గొన్నారు.

ఆదివాసీల ఆత్మబంధువు కొమురంభీం

హనుమకొండ చౌరస్తా: గ్రేటర్ 5వ డివిజన్‌లోని హనుమాన్‌నగర్ ఫేజ్–1 కాలనీలో ఆదివాసీ నేత కుమ్రంభీం జయంతి నిర్వహించారు. కుమ్రంభీం చిత్రపటానికి బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కుమ్రంభీం ఆదివాసుల ఆత్మబంధువు అన్నారు. మనోహర్, శ్రీనివాస్, కుమార్‌రెడ్డి, శ్రవణ్, రాజ్‌కుమార్, వెంకటేశ్, శ్రీనివాస్, రాజేందర్ పాల్గొన్నారు.

గూడ్స్ బైపాస్ లైన్‌కు భూములు ఇవ్వం

భూనిర్వాసిత రైతులు

ధర్మసాగర్, అక్టోబర్ 22: కేంద్ర ప్రభుత్వం నూతనంగా నిర్మించాలని నిర్ణయించిన గూడ్స్ రైల్ బైపాస్ లైన్ కోసం తమ భూములు ఇచ్చేది లేదని రైతులు చెబుతున్నారు. ఈ లైన్ చిల్పూర్ మండలం నష్కల్, ధర్మసాగర్ మండలం కరుణాపురం, పెద్దెపెండ్యాల, ఎలుకుర్తి, ఉనికిచర్ల, కాజీపేట మండలం మడికొండ, రాంపూర్, టేకులగూడెం, హసన్‌పర్తి మండలం దేవన్నపేట, జయగిరి నాలుగు మండలాల పరిధిలో భూములను సర్వే చేస్తున్నారు. ఇప్పటికే ఆర్‌డీవోలకు భూములను సర్వే చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో రైతులు తమ విలువైన భూములను కోల్పోతున్నామని ఆవేదన చెందుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులను కలిసి ఈ లైన్ విరమించుకోవాలని వినతిపత్రాలను అందజేశారు. లైన్ పక్కనే మరో లైన్ వేయాలని కోరారు. లేకుంటే పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని అంటున్నారు.

పటాకుల వ్యాపారులు భద్రతా ప్రమాణాలు పాటించాలి

సుబేదారి, అక్టోబర్ 22: పటాకుల వ్యాపారులు భద్రతా ప్రమాణాలు పాటించాలని పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా అన్నారు. దీపావళి పండుగ సందర్భంగా మంగళవారం కమిషనరేట్‌లో అగ్నిమాపక, పోలీసు అధికారులు, పటాకుల వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. పటాకుల వ్యాపారులు అగ్నిమాపక అధికారుల నుంచి ఎన్‌వోసీ తీసుకోవాలని సూచించారు. సెంట్రల్‌జోన్ డీసీపీ షేక్‌సలీమా, అగ్నిమాపక అధికారి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ జయరాజ్‌కు ప్రశంసాపత్రం అందజేస్తున్న సీపీ అంబర్ కిశోర్‌ఝా

రక్తదానంలో యువత ముందుండాలి

పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

మడికొండ, అక్టోబర్ 22: రక్తదానంలో యువత ముందుండాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. కాజీపేట సబ్ డివిజన్ ఆధ్వర్యంలో మంగళవారం మడికొండలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కాజీపేట ఏసీపీ తిరుమల్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సీపీ జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. రక్తదానం చేయడం వల్ల మరొకరిని ప్రాణాపాయం నుంచి రక్షించవచ్చని అన్నారు. ఇటీవల ఆత్మహత్యకు పాల్పడుతున్న వ్యక్తులను సకాలంలో చేరుకుని రక్షించిన బ్లూకోల్ట్స్ సిబ్బందిని సీపీ శాలువాతో సత్కరించి అభినందించారు. ఏసీపీ తిరుమల్, ఇన్‌స్పెక్టర్లు పుల్యాల కిషన్, పులి రమేశ్, ఎంజీఎం రక్తనిధి ఇన్‌చార్జి ఆశ, కార్పొరేటర్ ఆవాల రాధిక రెడ్డి, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘుచందర్, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు, కాంగ్రెస్ నాయకులు కర్ర హరీశ్‌రెడ్డి పాల్గొన్నారు.

దర్గా రైల్వే బ్రిడ్జిని త్వరగా పూర్తి చేయాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి

కాజీపేట, అక్టోబర్ 22: దర్గా కాజీపేట వద్ద రైలు పట్టాల మీదుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టి సగంలోనే ఆపేసిన రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. ఆర్వోబీ నిర్మాణ పనుల ఆలస్యంపై దర్గా కాజీపేట గాంధీ విగ్రహం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక ఏరియా కార్యదర్శి తొట్టె మల్లేశం అధ్యక్షతన మంగళవారం ధర్నా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భట్టుపల్లి, కడిపికొండ, బోడగుట్ట, పవన్‌నగర్ కాలనీ, గాంధీనగర్, అమ్మవారిపేట, మామునూర్ తదితర ప్రాంతాల నుంచి రోజూ వేలాది మంది దర్గా గేట్ మీదుగా నగరానికి రాకపోకలు సాగిస్తారని తెలిపారు. రోజూ సుమారు 150కి పైగా రైళ్లకు రాకపోకలతో ఐదు నిమిషాలకోసారి, ఒక్కోసారి గంటకు పైగా రైల్వే గేట్‌ను మూసివేస్తున్నారని పేర్కొన్నారు. దీంతో అత్యవసర పనులపై వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ప్రజల అభ్యర్థన మేరకు చేపట్టిన ఆర్వోబీ పనులను రైల్వే బడ్జెట్‌లో నిధులు రాలేదనే సాకుతో నిలిపేయడం సరికాదన్నారు. ఎమ్మెల్యే, ఎంపీలు ప్రత్యేక చొరవ తీసుకుని నిధులను మంజూరు చేయించి త్వరగా పూర్తి చేయాలని కోరారు. లేకుంటే సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. పార్టీ నాయకులు ఓరుగంటి సాంబయ్య, జంపాల రమేశ్, సర్వయ్య, సంటి రవి, కస్తూరి రాజు, బాబు, లక్ష్మణ్, వెంకట్, వీరస్వామి, యూసుఫ్, రమేశ్, సురేష్, సమ్మయ్య పాల్గొన్నారు.

దర్గా కాజీపేట గాంధీ చౌరస్తాలో ధర్నా చేస్తున్న నాయకులు

పీఆర్టీయూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు, ప్రచారం

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 22: ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఓటు నమోదు చేసుకొని తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పీఆర్టీయూ అభ్యర్థి పింగిళి శ్రీపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఆయన ఓటరు నమోదు, ప్రచారాన్ని నిర్వహించారు. కాకతీయ యూనివర్సిటీలోని గర్ల్స్ ఇంజినీరింగ్ కాలేజీ, ఎస్డీఎల్‌సీఈ, కేడీసీ, పింగిళి మహిళా డిగ్రీ కాలేజీ, కిట్స్, ఆశ్రమ పాఠశాలలను సందర్శించి ఓటు అభ్యర్థించారు. ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్లు ఇప్పించేందుకు కృషి చేశామని గుర్తుచేశారు. పీఆర్టీయూ అధ్యక్షుడు మందల తిరుపతిరెడ్డి, ప్రధానకార్యదర్శి శ్రీహరి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ గఫార్, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు దేవిరెడ్డి మాలకొండారెడ్డి, దండోమల్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, రొండ్ల భానుప్రసాద్‌రెడ్డి, గజ్జెల విజయ్ కుమార్, రాజేందర్, కరీంనగర్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి జాలి రాఘవరెడ్డి పాల్గొన్నారు.

టీచర్ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

ధర్మసాగర్: ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సింరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ధర్మసాగర్ బాలికల, బాలుర, కేజీబీవీ, ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఎమ్మెల్సీ ఓటరు నమోదు చేసుకోవాలని తెలిపారు. తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడి పరిష్కరించానని, ఇంకా కొన్ని పెండింగ్‌లో ఉన్నాయని, వాటి పరిష్కరం కోసం కృషి చేస్తానని తెలిపారు. కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, మురళి, ధర్మప్రకాశ్, రవీందర్, రాజు, సదానందం, సురేష్, గణేశ్, కిరణ్మయి పాల్గొన్నారు. ధర్మసాగర్, నారాయణగిరి, ఎలుకుర్తి, పెద్దపెండ్యాల, ధర్మసాగర్ కేజీబీవీ పాఠశాల ల్లో మంగళవారం నల్గొండ, ఖమ్మం,వరంగల్ ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదు జరిగింది. పీఆర్టీయూ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిళి శ్రీపాల్‌రెడ్డి హాజ రు కాగా, ఆయా టీచర్లు ఓటర్లుగా న మోదు చేసుకు న్నారు. హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మందల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీహరి, హె చ్ఎంలు మురళి, రాంధన్, రాజేందర్, రఘోత్తంరెడ్డి, రమేశ్, శ్రీనివాస్ రెడ్డి, మాధవి, కేశవరెడ్డి, అంజయ్య, సరస్వతి, తులసి, యమునశ్రీ, భానుప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

కేయూ ఎస్డీఎల్‌సీఈలో ప్రచారం చేస్తున్న పీఆర్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి

ధర్మసాగర్: మాట్లాడుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

అసైన్డ్ పట్టాదారులకు నోటీసులు

భూమిని ఇసుక అక్రమ రవాణాదారులకు లీజ్‌కు ఇవ్వడమే కారణం

అక్రమంగా రవాణా అవుతున్న ఇసుక

ఎల్కతుర్తి, అక్టోబర్ 22: అసైన్డ్ భూమి పట్టాలు పొంది సాగు చేయకుండా ఇసుక అక్రమ రవాణాదారులకు లీజుకు ఇచ్చారనే ఆరోపణలు రాగా, ఆయా రైతులకు తహసీల్దార్ జగత్‌సింగ్ మంగళవారం నోటీసులు జారీ చేశారు. రెవెన్యూ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలో సర్వే నంబర్ 73ఏలో 14.27 ఎకరాలు ఉంది. ఈ భూమిని గతంలోనే నిరుపేదలకు సాగు చేసుకునేందుకు అసైన్డ్ పట్టా సర్టిఫికెట్స్ అందించారు. గ్రామ శివారులోని వాగుకుంట భూమి పొందిన లబ్ధిదారు ఏడాదిలోగా కాస్తులోకి తీసుకోవాలి. ఆ భూమిని లబ్ధిదారు మాత్రమే అనుభవించాలి. లేకుంటే అసైన్డ్ పట్టా రద్దు చేసి ప్రభుత్వానికి స్వాధీనం చేసుకునే అధికారం ఉంది. కానీ లబ్ధిదారులు భూమిని సాగు చేయకుండా ఇసుక అక్రమ రవాణాదారులకు లీజుకు ఇచ్చి అందులో మట్టిని తవ్వి, దాన్ని ఫిల్టర్ చేసి ఇసుక రవాణాకు పాల్పడుతున్నారనే ఆరోపణలు కొన్నేళ్లుగా వెల్లువెత్తుతున్నాయి. దీనిపై రెవెన్యూ అధికారులు విచారణ జరపగా అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నదని తేలింది. దీంతో అసైన్డ్ భూమిని ఎందుకు స్వాధీనం చేసుకోకూడదో వారం రోజుల్లో వివరాలు ఇవ్వాలని, లేకుంటే నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ నోటీసులు ఇచ్చారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఏడుగురికి సమాజ సేవా శిక్ష

సుబేదారి, అక్టోబర్ 22: వరంగల్ ట్రాఫిక్ డివిజన్ ఆధ్వర్యంలో మంగళవారం కాజీపేట, హనుమకొండ, వరంగల్ ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేయగా 107 మంది పట్టుబడ్డారు. ఏడుగురికి కోర్టు రెండు రోజుల సమాజ సేవా శిక్ష వేసినట్లు వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ టీ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. వంద మందికి రూ.లక్షా 42వేల 400 జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. పుట్ట శ్రీను, రేవోజు శ్రీనివాస్, మున్న అలం, జల్లి యాకూబ్, మట్టుపల్లి శివ, కుమ్మరి శ్రీకాంత్, అన్నారపు కిషన్‌కు సమాజ సేవ శిక్ష విధించారు.

కేయూ ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉద్యోగాలు

విద్యార్థులను అభినందిస్తున్న వీసీ ప్రతాప్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 22: కాకతీయ విశ్వవిద్యాలయ పది మంది మహిళా ఇంజినీరింగ్ విద్యార్థులకు హైదరాబాద్‌లోని 'ట్రాక్ 3డీ ఏఐ' సంస్థలో ఉద్యోగాలు పొందినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కే.భిక్షాలు తెలిపారు. వీరికి వార్షిక వేతనం రూ.7లక్షలు ఉంటుందని, డిసెంబర్ నుంచి వీరు హాజరుకావాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఉద్యోగాలు పొందినవారిలో జమల్పూరి అక్షిత, ఉదారి చిన్నారి, సనవోని శృతి, ఎం.చందన, కందుల మేఘనా, పసునూటి శ్రీలక్ష్మీ, మౌనికారెడ్డి, వేల్పుల జాహ్నవి, భూక్య మైబు, జన్ను సౌమ్యశ్రీ ఉన్నట్లు తెలిపారు. ఉద్యోగాలు పొందినవారిని వైస్ చాన్స్‌లర్ కే.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ పెరటి మల్లారెడ్డి అభినందించారు. ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కిరణ్‌కుమార్, స్వప్న, తూర్పాటి వెంకటేశ్, వాణిశ్రీ ఉన్నారు.

మహిళా కండక్టర్‌పై దాడి.. కేసు నమోదు

కాజీపేట, అక్టోబర్ 22: విధుల్లో ఉన్న మహిళా కండక్టర్‌పై దాడి చేసిన వ్యక్తిపై కాజీపేట పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం రాత్రి కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. వరంగల్ నుంచి కాజీపేటకు వచ్చిన ఆర్టీసీ బస్సుకు ఇక్కడి మలుపు వద్ద మడికొండకు చెందిన మారపాక సంగీత్ మద్యం మత్తులో అడ్డు వచ్చాడు. డ్రైవర్ హారన్ కొట్టినా కదల్లేదు. బస్సులోని ప్రయాణికులు గట్టిగ అరవగా వారి తో గొడవకు దిగాడు. కండక్టర్ శాభారాణి కలగజేసుకొని ప్రశ్నించింది. కోపోద్రిక్తుడై కండక్టర్‌పై దాడి చేశాడు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, అక్టోబర్ 22: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్, జిల్లా రోడ్డు భద్రతా కమిటీ చైర్మన్ పీ ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ (డీఆర్ఎస్‌సీ) సమావేశం జరిగింది. ఆర్ అండ్ బీ, పోలీస్, రవాణా, మున్సిపల్, ఆర్టీసీ, జాతీయ రహదారులు, వైద్య ఆరోగ్యశాఖ, తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొని రోడ్డు భద్రతకు తీసుకుంటున్న చర్యలను సమావేశంలో వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదాలపై కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులను 15 రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. వరంగల్ ఎన్ఐటీతో ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ ఈఈ సురేశ్‌బాబు, డీసీపీలు రవీందర్, సలీమా, ఏసీపీలు కిషోర్ కుమార్, దేవేందర్‌రెడ్డి, తిరుమల్, సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రమాణాలు పాటిస్తేనే అనుమతులు..

వరంగల్, అక్టోబర్ 22 : నిర్దేశిత ప్రమాణాలు పాటిస్తేనే భవన నిర్మాణాల అనుమతులు మంజూరు చేస్తామని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మంగళవారం భవన నిర్మాణాల అనుమతుల కోసం చేసుకున్న దరఖాస్తులను ఆ